జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 29 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

## సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

- సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం – 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెండ్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెండ్రి రంజిత్ కుమార్ కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద

మిగతా 2 లో...

# సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు
- సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం మహాత్మాజ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశించారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు. అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా

మిగతా 2 లో...

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్



**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు శనివారం ఇల్లందు ఏరియాలోని కోయగూడెం, జెకె5 ఓసి, సిహెచ్పి ని సందర్శించారు. మొదట కోయగూడెం సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం వీసం. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఓసిలో పనిచేయున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించి రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రతతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి అయ్యేలా చూడాలన్నారు. అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం జెకె5 ఓసీ ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను ఓసి కాలపరిమితి గురించి జియంను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా సిహెచ్పి లోని లోడింగ్ పాయింట్ దగ్గరకు వెళ్లి బొగ్గు రవాణా,

మిగతా 2 లో...

## అభివృద్ధి, సంక్షేమం అంటేనే కాంగ్రెస్



**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** అభివృద్ధి, సంక్షేమం అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శనివారం మండలంలోని సీఎస్పి బస్తీ, రేపల్లెవాడ, చల్లసముద్రం, ఒడ్డుగూడెం, ధనియాలపాడు, లచ్చగూడెం, మామిడి గుండాల, మిట్టపల్లి, రొంపేడు, కొమ్ముగూడెం, మామిడిగూడెం, తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్, మొండితోగు, ఇందిరానగర్ గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో ఘనవిజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొదటి విడతలో

మిగతా 2 లో...

## సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి...)


చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ అనీలా, ఎస్బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ లతో పాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు. పథకాల అమలులో వేగం పెంచాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ శ్రీమతి ఆనీలా, సింగరేణి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్



(మొదటి పేజీ తరువాయి...)

బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని పేర్కొన్నారు. అనంతరం జియం కార్యాలయంలో జియం మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన ప్రాజెక్టు జెకె ఓసి ( పూసపల్లి ) మైన్ వివరాలు, వాటి రికార్డులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైసి ఓఏ క్లబ్ లో ఇల్లందు ఏరియా ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం జాకీర్ హుస్సేన్, కోయగూడెం పిఓ గోవింద రావు, డీజియం (పర్సనల్) అజ్మీర తుకారం, ఇల్లందు ఏరియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ ను కలిసిన ఐఎన్టియుసీ నేతలు

**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా) గా నూతనంగా నియమితులైన గౌతమ్ పోట్రు శనివారం మొదటిసారి ఇల్లందు ఏరియాకు రావడంతో స్థానిక జియం కార్యాలయంలో ఐఎన్టియుసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సెంట్రల్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహబూబ్ లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి వినతి పత్రం అందజేశారు. ఇల్లందు సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని తక్షణమే భర్తీ చేయాలని ప్రతి వారం జనరల్ ఫిజీషియన్ వచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిదంగా కెఓసి భవిష్యత్తులో రాబోయే పిట్ -3 ఓసి ని సింగరేణి





యాజమాన్యంతో బొగ్గు తీయించాలని, జెకె 5 ఓసిని త్వరగా ప్రారంభించాలని, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను సింగరేణిలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు మినిమం వేజెస్ తో ఇవ్వాలని, సిహెచ్పి నుంచి బొగ్గు రేకులు పోయే విధంగా తిరిగి పునరుద్ధించాలన్నారు. యాక్టింగ్ క్లర్కులను పర్మినెంట్ క్లర్కులుగా నియమించాలని, నైనీ బ్లాకుకు ఇల్లందు, సింగరేణి నుంచి కానీ సెక్యూరిటీ సిబ్బందిని బదిలీ చేయవద్దని కోరారు. సానుకూలంగా స్పందించినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసీ నేతలు జి. యాదగిరి, పోతునూరి మాధవ్, శ్రీనివాస్ రెడ్డి, రఘు, వెంకటేశ్వర్లు, కోట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం అంటేనే కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి...)



ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన పేదలందరికి మరో మారు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వంలో పథకాలు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయని, ఏ ఒక్క పథకం ముందుకు సాగాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ యంపిటిసి పూనెం సురేందర్, పాయం కృష్ణప్రసాద్, యువజన నేత ఈసం లక్ష్మణ్, మండల అధ్యక్షుడు పులి సైదులు, మాజీ సర్పంచులు, నాయకులు అరెం కిరణ్, చెన్నూరి కృష్ణ, కాకటి భార్గవ్, బండి ఆనంద్, డి. శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు, అక్రమ రవాణా అరికట్టడంపై చిన్నవయస్సు నుండి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాలు, అక్రమ రవాణా, విద్యార్థి, విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా, తెలియని వ్యక్తుల ద్వారా, వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉందన్నారు. మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులను అందులో ఏమి వస్తువులు ఉన్నాయో తెలుసుకొని ఇవ్వడం వల్ల బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం ఓ. ఉమాశంకర్, బోధ న, బోధనేతర, కోర్టు, పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ పాను కలిసిన గుర్తింపు సంఘం నేతలు





**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ నూతన డైరెక్టర్ పర్సనల్ అండ్ వెల్ఫేర్ గా భాద్యతలు చేపట్టి మొదటి సారి ఇల్లందు ఏరియా పర్యటనకు వచ్చిన గౌతమ్ పోట్రును శనివారం ఇల్లందు జియం కార్యాలయంలో గుర్తింపు సంఘమైన ఎఐటియుసి నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, ఔషధ మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ సింగరేణిలో ఇల్లందు ఏరియాకు 135 సంవత్సరాలకు పైగా చరిత్రను ఉందని, బొగ్గు పుట్టినిలైనా ఇల్లందు ఏరియా ఎలాంటి అభివృద్ధికి నోచుకోక నూతన గనులు లేక మూతపడే స్థితికి చేరుకుందన్నారు. ఇల్లందు ఏరియా మనుగడ, అభివృద్ధి కొరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డైరెక్టర్ దృష్టికి కొన్ని విషయాలను తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. జెకె ఓసి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలో ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని కోరారు. బొగ్గు ఉత్పత్తి పనులను సింగరేణి కార్మికులు నిర్వహించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని, మూత పడుతున్న జెకె ఓసిలో పంపు స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను త్వరితగతిన నిర్మించి ప్రారంభించాలన్నారు. ఇల్లందులో బ్రిటిష్ కాలం నాటి ఎన్నో పూర్వపు గుర్తులు ఉన్నాయని, ఇక్కడ మ్యూజియంలో ఏర్పాటు చేసినట్లయితే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సింగరేణి అన్ని ఏరియాలలో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు సింథటిక్ షటిల్ కోర్టులో ఏర్పాటు చేయడం జరిగిందని, అదే తరహాలో ఇల్లందు ఏరియాలో కూడా ఒక సింథటిక్ షటిల్ కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఇల్లందు ఏరియాలో ఒక ఎకో న్యాచురల్ పార్కును ఏర్పాటు చేయాలని, జెకె ఓసి విస్తరణ ఏర్పాటు చేసే ప్రాంతంలో సుమారు 80 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి గతంలో జెకె ఓసి నిర్వాసితులకు అందించిన విధంగా వీరికి కూడా ప్రత్యేక ఆర్ అండీ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, క్లర్క్ల స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, నాయకుడు దాట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రామ సంఘం ఆఫీస్ బేరర్ల శిక్షణ



**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** మండలంలో నూతనంగా ఎంపికైన గ్రామ సంఘం ఆఫీస్ బేరర్లకు యంపిడిఓ కార్యాలయంలో గత 5 రోజులుగా శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఇందిరా క్రాంతి పదం, సేర్ప్ ద్వారా స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు, పంచ సూత్రాలు పాటించి ఉత్తమ, సంఘాలు అండ్ గ్రామ సంఘంగా రూపొందించుటకు తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు, కట్టుబాట్లను అనుసరింపచేయటం, గ్రామ సంఘం ఓబీలు విధులు బాధ్యతలు నిర్వర్తించటం కొరకు సమావేశాల నిర్వహణ, పంచ సూత్రాలు, బుక్ కీపింగ్ పుస్తక నిర్వహణ చేయడంతో పాటు 2025-26 సంవత్సరం ఆర్థిక లక్ష్యం బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా సభ్యులకు రుణాల మంజూరు చేయుట, వడ్డీ లేని రుణాలు, సామాజిక భద్రత పథకాలు లోన్ బీమా, ప్రమాద బీమా, పియంజెజెబివై, పియంఎస్బివై, గ్రామ సంఘ సహాయకులు విధులు బాధ్యతలు వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విధానాలు శిక్షణలో అవగాహన కల్పించారు. ఫామ్, నాన్ ఫామ్, పోషకాహారం, జండర్, ఎంటర్ప్రైజెస్, తదితర కార్యక్రమాలతో ప్రభుత్వ సంస్థలతో సమన్వయం చేసుకొని పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని గ్రామ సంఘ పదాధికారులకు శిక్షణ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపియం కె. దుర్గారావు, ట్రైనింగ్ సీనియర్ సిఆర్పిలు రమా దేవి, రమ, మండల సమైక్య అధ్యక్షురాలు తోలేం శారద, కార్యదర్శి మద్దోజు సురేఖ, కోశాధికారి మంగ, ఉద్యోగులు నరసింహారావు, నాగేంద్ర, భూలక్ష్మి, సంపత్, స్వర్ణలత, రామ్మూర్తి, కొమ్మాలు, లాలయ్య, అకౌంటెంట్ నందాకుమారి, ఎఫ్ఈఓ సిఓ ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లెందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** ఇల్లెందు పట్టణంలోని మార్కెట్ యార్డు రహదారిలో ఏర్పాటు చేసిన సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ను శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కు సెంటర్ నిర్వాహకులు నేచురోపతి ఆక్యుపంక్చర్ అండ్ కైరో థెరపిస్ట్ లింగాల వెంకన్న బిపి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా ప్రజలకు నేచురోపతి ఆక్యుపంక్చర్ సెంటర్ కూడా అందుబాటులోకి రావడం శుభ పరిణామని, వివిధ రకాల దీర్ఘ కాలిక నొప్పులకు మంచి పరిష్కారం ఈ సెంటర్ చూపిస్తుందన్నారు. నేచురోపతి ఆక్యుపంక్చర్ సెంటర్ ను ఇల్లెందు ఏరియా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ రేళ్ళ నాగ లక్ష్మి, మండల వైస్ ఎంపిపి మండల రాము, ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ పిసివి స్వామి, ప్రముఖ రచయిత, గాయకులు కొమిరె వెంకన్న, పోలారం మాజీ ఉప సర్పంచ్ శ్రీరాం కోటయ్య, ప్రముఖ ఆక్యుపంక్చర్ డాక్టర్ ఎల్. ఉదయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం, విశ్వశాంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## అబ్బుగూడెం విద్యార్థినికి రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో ప్రవేశం



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 28, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బుగూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఒరుగంటి తరుణ సాయి రాష్ట్రస్థాయిలో ఉన్న హాకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపికైంది. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించిన ఎంపికల్లో ఉత్తీర్ణత సాధించింది. తరుణ సాయిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ. లక్ష్మణ్, ఉపాధ్యాయులు డి. రమేష్, ఎం. బాలు, జి. రామ్మోహన్, ఎం. సుభద్రలు అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి యు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎదగడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

## ఐఐటి ఫలితాలలో పాల్వంచ (వనమ కాలనీ)గిరిజన ఆణిముత్యం





**పాల్వంచ (టౌన్). జూన్ 28,(ప్రజాజ్యోతి ):** పాల్వంచ (వనమా కాలనీ )గిరిజన ఆణిముత్యం కేలోత్. లహరిక. ఐఐటి ఫలితాలలో జెఈఈ మెయిన్ లో. 6000. ర్యాంకు, జెఈఈ అడ్వాన్స్ లో 1218 ర్యాంకు, ఇంటర్ లో. ఎంపిసి. 990. మార్కులు. మదీనాగూడ హైద్రాబాద్ శ్రీ చైతన్య కళాశాల లో ఇంటర్ పూర్తి చేసారు. ఐఐటి ఖరాగ్ పూర్.మెకానిక్ ఇంజనిరింగ్. సీటు రావడం జరిగింది.. కుటుంబ సభ్యులు. తండ్రి. కేలోత్. సక్రు, తల్లి అనిత, చెల్లలు. హేమ శ్రీ మాధురి చౌహన్,.. ఇద్దరు అమ్మాయిలను మంచిగా చదివించాలనేదే న కోరిక అని తండ్రి ఆనందం వ్యక్తం చేశారు..

## చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు లేదు



**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** భారత దేశంలో ఒక పరిపాలనా దక్షకుడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ విమర్శించారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలు సరి కాదన్నారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో ఉన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకమన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలని పేర్కొన్నారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వంతో పాటు అదే విధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని తెలిపారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీలో పాఠాలు నేర్చుకోని మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని గుర్తు చేశారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డైరెక్టర్ కు వినతి



**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఏరియాలో నూతనంగా ప్రారంభించనున్న జెకె 5 ఓసి విస్తరణలో నిర్వాసితులకు న్యాయం చేయాలని నిర్వాసితులు, అఖిలపక్ష నాయకులు శనివారం ఇల్లందుకు వచ్చిన డైరెక్టర్ (పా) కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ జెకె 5 విస్తరణ పేరుతో మొదలుపెట్టుతున్న ఓసిలో తమ ప్రాంతం ఉందని, 135 ఏళ్ల చరిత్ర కలిగిన ఇల్లందులో ఈ ప్రాంతం నుండే బొగ్గునిక్షేపాలను కనుగొన్నారన్నారు. ప్రస్తుతం జెకె5 ఓసి విస్తరణలో భాగంగా తమ ఇల్లులు, పొలాలను కోల్పోతూ నిర్వాసితులుగా మారుతున్నామని పేర్కొన్నారు. ఇక్కడ సర్వే చేసిన ఇండ్లకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని గతంలో జెకె 5 ఓసి నిర్వహణలో వారికి ఆర్ అండ్ ఆర్ వర్తింప చేశారని అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ ఇచ్చారని, చెట్టు పుట్టకు కూడా ప్యాకేజీ ఇచ్చారని వారిలాగే ఈ ప్రాజెక్టులో ఉన్న తమకు అందించాలని కోరారు. ఎఫెక్ట్ ఏరియాలో ఉన్న ప్రాంతాలను సింగరేణి దత్తత తీసుకోవాలని ముందుగా వాటిని ప్రభుత్వానికి అప్పజెప్పి పట్టాలు ఇప్పించాలని అలాగే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు పిల్లలు ఉంటున్న క్వార్టర్స్ ను వారికి కేటాయించాలని,భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తులో జరగబోయే టెండర్లలో వారికి అవకాశం కల్పించాలని, ఇక్కడ స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఎఫెక్ట్ ఏరియాలను మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు కె. సారయ్య, యండి. నజీర్ అహ్మద్, ఐఎన్టియుసీఐ నేతలు జె. వెంకటేశ్వర్లు, గోచికొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, అఖిల పక్ష నాయకులు చందావత్ రమేష్ బాబు, వడ్ల శ్రీనివాస్, ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్, ధనసరి రాజు, సదరం మహేష్, రెంటల సదా, పూనెం మధు, లాలు, విజయ్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓసిలో సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు పర్యటన



**టేకులపల్లి,జూన్ 28, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసిని సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి రవాణా ఓబి బ్లాస్టింగ్ లోడింగ్ పనులను జిఎం.వి. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఓసి లో పనిచేస్తున్న సర్ఫే స్ మైనర్ యంత్రం ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను, బొగ్గు నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి , రవాణా రోజువారి లక్ష్యాన్ని సేదించాలని తెలిపారు. రవాణాకు ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పత్తి పెరిగేలా చూడాలని వారు తెలిపారు. మైన్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు రక్షణ పరమైన జాగ్రత్తలను తీసుకొని బొగ్గు తీయాలని చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం. జాకీర్ హుస్సేన్, కెఓసి పిఓ గోవిందరావు, డిజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, కే ఓ సి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## లా సెట్ ఫలితాల్లో మెరిసిన గిరిజన విద్యార్థి



**టేకులపల్లి,జూన్28,ప్రజాజ్యోతి :** తెలంగాణలో నిర్వహించిన లాసె ట్ పరీక్ష ఫలితాల్లో మండలానికి చెందిన గిరిజన బిడ్డ బోడ శ్రీకాంత్ తన ప్రతిభను చాటారు. అతను 669 వ ర్యాంకు పొందారు. కుటుం బ మధ్యతరగతి కుటుంబమైనందున ఒత్తిడిలోనూ అధిగమించి విద్య పై ఆసక్తితో లా – పరీక్ష రాయడం, మంచి ర్యాంకు సాధించడంపై శ్రీకాంత్ ను పలువురు ప్రజా ప్రతిని ధులు, గ్రా మ పెద్దలు అభినందిస్తున్నారు.కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు డయల్ యువర్ డిఎం



**భద్రాచలం టౌన్, జూన్ 28(ప్రజాజ్యోతి) :** భద్రాచలం డిపో పరిధిలో వివిధ రూట్లలో గల సమస్యలను సూచనలను తెలియజేయుటకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం పెట్టినట్లు భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఉదయం 11 నుండి 12గంటల వరకు ప్రయాణికులు ప్రజలు తమ సమస్యలను సూచనలను 9959225960కి ఫోన్ చేసి తెలుపగలరు

## బీసీ డిగ్రీ గురుకులంలో స్పాట్ అడ్మిషన్స్

- **జూన్ 30 వరకు అవకాశం..**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 28, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం, గ్రామంలో నిర్వహించబడుతున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ కె బురాన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళాశాలలో బీఎస్సీ ( ఎంపీసీఎస్, ఎంపీసీ,బి జెడ్ సి ),బీకాం ( కంప్యూటర్ అప్లికేషన్స్) ,బిఏ గ్రూపులలో ఖాళీలు ఉన్నాయి. ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అన్ని ధ్రువపత్రాలతో అన్నపరెడ్డిపల్లి లోని డిగ్రీ కళాశాలలో జరుగు స్పాట్ కౌన్సిలింగ్ కు ఈనెల 30వ తేదీ లోపు హాజరు కాగలరు. ఈ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య , ఉచిత వసతులు ,టెక్స్ట్ బుక్స్, నోటుబుక్స్ , అధునాతన లాబరేటరీలు,కంప్యూటర్ ల్యాబ్ ,ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్, మరియు ఎంప్లాయబులిటీ స్కిల్స్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నేర్పించబడును.ఇతర వివరాలకు 9059490623, 8500006021, 93925 40836,9951734877,9553131588 నంబర్లను సంప్రదించగలరు.

# ఈనెల 30న జరిగే కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, కాలేరు సింధు తపస్వి**



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్28, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఈ నెల 30 న సోమవారం నిర్వహించనున్న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామ సమీపంలో గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాల్వంచ బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కోపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వీలు పిలుపునిచ్చారు, శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 30న జరిగే ఈ కార్యక్రమానికి పాల్వంచ పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ యొక్క ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని, కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , రైతులు ప్రతిరోజు తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రాఘవేంద్ర (రవి), ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, తోట లోహిత్ సాయి, దరిమెళ్ళ మురళీకృష్ణ, గిద్దలూరి శివ సాయి, కూరెల్లి మురళీమోహన్ పాల్గొన్నారు.

## భద్రాద్రిలో బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో భారత రత్న పి.వి జయంతి వేడుకలు

- **జిల్లా కలెక్టర్ ఆఫీసులలో పివి కాంస్య విగ్రహాలు ప్రతిష్టించాలి.**



**భద్రాచలం టౌన్, జూన్ 28(ప్రజాజ్యోతి) :** బహుబాషా కోవిధులు భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలు భద్రాద్రి బ్రాహ్మణ పురోహితసంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, భారతదేశం అన్ని విధాల ఆర్థిక ఇబ్బందులలో ఉండి మన బంగారాన్ని విదేశీ బ్యాంకులలో హామీగా ఉంచి అప్పులు తెస్తున్న ఆ సమయంలో భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పి. వి అమేయమైన తన మేధాశక్తితో నూతన ఆర్థిక, పారిశ్రామిక , వ్యవసాయ,విదేశాంగ విధానాలను ప్రవేశపెట్టి అప్పు లలో ఉన్న మన దేశాన్ని అగ్రదేశాలతో పోటీపడే విధంగా భారత్ ను తీర్చిదిద్దారని,విదేశీ బ్యాంకులలో ఉన్న మన బంగారాన్ని విడిపించి ప్రజలచే జేజేలు పలికించుకున్నారని రవికుమార్ శర్మ పేర్కొన్నారు.ఈరోజు మన దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు స్వర్గీయ పీవీ ప్రవేశపెట్టిన విధానాలే కారణమని తెలిపారు. వ్యక్తిగత స్వార్థం లేకుండా కేవలం దేశ0 అభివృద్ధి కోసమే కృషిచేసి ప్రపంచ దేశాలు భారత వైపు చూసేలా నూతన విధానాలు ప్రవేశపెట్టిన మాజీ ప్రధాని భారతరత్న పి. వి కాంస్య విగ్రహాలను ఉభయ తెలుగు రాష్ట్రాల జిల్లా కలెక్టర్ ఆఫీసులలో ప్రతిష్టించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మాజీ ప్రధాని పి వి జయంతులు, వర్ధంతిలు అధికారికంగా నిర్వహించాలని రవికుమార్ శర్మ కోరారు.ఈ కార్యక్రమంలో ఇంగువ రామకృష్ణ శాస్త్రి, బి పవన్ కుమార్ శర్మ, ప్రతాపురం. నరసింహాచార్యులు. కోపూరు. కేదార్నాథ్, బుక్కపట్నం. రామాచార్యులు, కాదంబరి. కృష్ణశర్మ, కాకరాల శ్రీనివాస్ శర్మ, సౌమిత్రి. భార్గవాచార్యులు, కంజర్ల జగన్, కలకోట రఘు రామ్, కె. నంబూలాద్రి, జగన్నాధాచార్యులు, బి. అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం



**పాల్వంచ(రూరల్ ), జూన్ 28ప్రజా జ్యోతి :** పాల్వంచ త్రివేణి పాఠశాలలో మనం దోస్తహాలతో జరిగిన మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం స్థానిక పాల్వంచ పట్టణం దమ్మపేట సెంటర్లో గల త్రివేణి కిడ్స్ పాఠశాలలో కిండర్ గార్డెన్ విద్యార్థులకు మై ఫేవరెట్ డాల్ కార్యక్రమం ఎంతో సంతోషంగా జరుపుకున్నారు పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ కిడ్స్ ఇంచార్జ్ జి కవిత అధ్యక్షత వహించగా కిండర్ గార్డెన్ తరగతులను బోధించే ఉపాధ్యాయునులు వారి వారి తగలదుల విద్యార్థులు తీసుకువచ్చిన బొమ్మలతో వారిని డాన్స్ చేయిస్తూ అభినయింప చేశారు. దీనితో విద్యార్థుల ఆనందం వేల్లివిరిసింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి,సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ,పిల్లల వ్యక్తిత్వ విశ్వాసానికి అవసరమయ్యే ఇటువంటి కార్యక్రమాలు పనికి వస్తాయని చెప్పగా,ఈ కార్యక్రమంలో పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సేన ప్రధాన కార్యదర్శిగా ధరావత్ కృష్ణ

**టేకులపల్లి, జూన్28, ప్రజాజ్యోతి :** మండలానికి చెందిన ధరావత్ కృష్ణ నాయక్ ను సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర రైతు సేన ప్రధాన కార్యదర్శిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ నియమించినట్లు శనివారం తెలిపారు. ధరావత్ కృష్ణ మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో అంకితభావంతో జాతి సమస్యల పట్ల అహర్నిశలు రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు పనిచేస్తానని నాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



# ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**పాల్వంచ రూరల్ , జూన్ 28, ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవా రం పాల్వంచలో జరిగిన స్వేరోస్ సమావేశానికి హాజరై అనంతరం, పాల్వంచ పాత మున్సిపల్ కార్యాల యం రోడ్ లోని పూర్ణ హోటల్ కు విచ్చేసిన సందర్భంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి తదితరులు మర్యాద పూర్వకముగా కలిశారు.ఈ సందర్భంగా ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకి 24 గంటలు పని చేయాలని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలలలోనే ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందుతారని, అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని,రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు,420 హామీలను అమలు చేసే వరకు వారిని నిలదీయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్,కొత్తచెరువు హర్షవర్ధన్,మంగళగిరి పూర్ణ,తోట లోహిత్ సాయి,కాలేరు అఖిల్ మహర్షి,కూరెల్లి మురళీమోహన్, మహమ్మద్ హసీబ్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్న డాక్టర్



**చర్ల, జూన్ 28, ప్రజాజ్యోతి:** రోగుల పట్ల దయ జాలి కలిగి ఓర్పు సహనంతో వైద్యం అందించాల్సిన డాక్టర్లే వారిపై దురుసుగా అమర్యాదిగా ప్రవర్తిస్తే ఎలా చర్ల ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్ సాయి వర్ధన్ రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఇది సరైన పద్ధతి కాదని రోగుల పట్ల తన ప్రవర్తన మార్చుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రజల కోసమే ఉన్నారని హాస్పటల్ ఇల్లు కాదని రోగులతో అమర్యాదగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. వైద్యం కోసం వస్తున్న ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజల పైన విరుసుకుపడుతూ అమర్యదగా మాట్లాడే డాక్టర్లు ఈ చర్ల ఏజెన్సీకి అవసరం లేదని తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ముసలి సతీష్ డిమాండ్ చేశారు. చర్ల మండల ప్రభుత్వ ఆసుపత్రికి 18 కోట్ల రూపాయలు గ్రాంట్ సాంక్షన్ చేసినా కానీ 9 నెలలుగా మలేరియా మందులు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి మలేరియాకు సంబంధించిన మందులు ఇంజక్షన్ లు తెప్పించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. హాస్పిటల్ ఆవరణలో మొత్తం చెత్త చెదారం పిచ్చి చెట్లు ఉండటం కారణంగా వర్షం పడినందున విపరీతమైన దోమలతో రోగులు హాస్పిటల్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ ఆవరణం శుభ్రం చేయించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మలేరియా మందులు ఏర్పాటు చేయాలని, రోగుల పట్ల డాక్టర్లు సిబ్బంది మర్యాదగా ప్రవర్తించినట్లుగా చర్యలు తీసుకోవాలని లేని యెడల రోగులతో న్యూ డెమోక్రసీ పార్టీగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## గన్ పార్క్ నందు ఉద్యమకారుల దీక్షా

- తెలంగాణ ఉద్యమ కారుడు కదిలి.




**పాల్వంచ(రూరల్ ), జూన్ 28,ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సామ అంజిరెడ్డిది 2025 జూలై 03 ఉదయం 10 గంటలకు హైదరాబాద్ గన్ పార్క్ నందు దీక్షా కార్యక్రమానికి ప్రతి ఒక తెలంగాణ ఉద్యమ కారుడు కదిలి రావాలని,శుక్రవారం పాల్వంచ తెలంగాణ ఉద్యమకారుడు బుడగం క్యాంపు ఆఫీస్ నందు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలొ ఉద్యమకారులు దేవదానం, స్ డి టీ హుస్సేన్, రావూఫ్, కరుణాకర్ రెడ్డి,మూల నాగిరెడ్డి,కేసుపాక ముత్తయ్య బుడగం తది తరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని జయంతి వేడుకలు

**ఇల్లందు, జూన్ 28, ప్రజాజ్యోతి:** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను శనివారం ఇల్లందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ కోరి, జాఫర్, అక్తర్, మహాముద్, ఇబ్రహీమ్, మహూద్, పర్రె శ్రీనివాస్, గుండంపల్లి సతీష్, మేకల శ్యామ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్




**పాల్వంచ (రూరల్ ), జూన్ 28,ప్రజా జ్యోతి:** పాల్వంచ లో స్థానిక అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు బెంగుళూర్( స్ స్ ఈ) ప్రొటెక్ కంపెనీ మెగా డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ డ్రైవ్ లో 110 మంది నియమితులు అవ్వడం జరిగింది.బీటెక్ ఫైనల్ ఇయర్ కంప్లీట్ అయిన వెంటనే ఉద్యోగాల్లో జాయిన్ అవ్వడానికి కావలసిన పత్రాలను కూడా అందజేశారు.గత రెండు,మూడు నెలల్లో వివిధ కంపెనీలు నిర్వహించిన నియామకాల్లో నియమితులైన ఎంతోమంది విద్యార్థినులను కళాశాల చైర్మన్ డాక్టర్ టి. భరత్ కృష్ణ, టి.అవని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను,ఉపాధి అవకాశాలకు కావలసిన నైపుణ్యాన్ని మొదటి సంవత్సరం నుండే అందజేస్తున్నామని,ఈ అవకాశాలను ఉపయోగించుకొని నియమితులైన విద్యార్థినులను అభినందరించారు కళాశాల విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల డైరెక్టర్ డాక్టర్ న్.వీ.సుబ్బారావు,వైస్ ప్రిన్సిపల్ జి.వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ పి.సుధీర్ కుమార్,ఎల్.ప్రశాంత్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 30 న చలో పూసుగూడెం

- బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు




**చర్ల, జూన్28, ప్రజాజ్యోతి:** 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి బిఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పూసుగూడెం గ్రామం వద్ద ఈనెల 30న జరగబోయే పిండ ప్రధానం కార్యక్రమానికి చర్ల మండలం నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండ ప్రధానం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరవుతున్నారని తెలిపారు. ఎన్నికలలో గెలుపుకోసం అనేక వాగ్దానాలు చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. ప్రజలను మోసం చేస్తూ పథకాల పేరుతో రోజుకో మాట చెబుతూ కాలం గడుపుతున్నారే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి జిల్లాకు సాగునీరందించాలని ప్రాజెక్టు నిర్మాణం చేపడితే, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు చుక్క నీరందించకుండా వేరే జిల్లాకు తరలించుకుపోవడం అన్యాయమని అన్నారు. భద్రాద్రి జిల్లాకు సాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యారెంటీ కార్డు ద్వారా ప్రజలకు వాగ్దానం చేసిన హామీలన్నీ అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్ లో ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు తో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి, కట్టం కన్నారావు, ఎస్టి సెల్ నాయకులు కారం కన్నారావు, బీసీ సెల్ నాయకులు వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ నాయకులు కొంబత్తిని రాము, యూత్ కమిటి మండల అధ్యక్షుడు అంబోజి సతీష్, టౌన్ కార్యదర్శి కుకడపు సాయి తదితరులు పాల్గొన్నారు.